నా అడ్రసు" అని ఆ అమ్మాయికి కార్డుయిచ్చి బిల్లు అందుకున్నాను సర్వరు దగ్గర.

"ఇక వెడతాం" అని లేచి నిలబడ్డాను.

నర్మద నా వెనకే బయటకు వచ్చింది.

"నిన్నెక్కడ డ్రాప్ చేసేది" అడిగాను.

"చార్మినార్ చౌరాస్తా దగ్గర దింపెయ్యండి" అంది.

స్కూటరు స్టార్టు చేశాను ఉత్సాహంగా.

## 5

"పరాంకుశం ఇచ్చిన రివాల్వర్ మీద వేలిముద్రలు వున్నాయి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"ఎవరివో తెలిసాయా?" అడిగాను వెంటనే.

"పాత నేరస్తులవి కాదు. కొత్త నేరస్తుడివి. తరువాత ఆ బట్టలు యెవరివో కూడ తెలిసింది. రామ్‌నగర్‌లో వున్న ఓ లాండ్రీ గుర్తులు ఆ బట్టలమీద వున్నాయి. ఆ లాండ్రీవాడు ఆ బట్టలను గుర్తుపట్టాడు. అవి రామరాజు అనే అతనివిట. అతని గురించి వివరాలడిగాము. కాని అతను చెప్పలేకపోయాడు. రామరాజు ఏం పని చేస్తున్నాడో, ఎక్కడ చేస్తున్నాడో తెలీదుట."

"ఆల్‌రైట్ హంతకుడెవరో మనకు దాదాపు తెలిసిపోయినట్లే. ఇక నా పరిశోధన ఎంతవరకు వచ్చిందో చెబుతాను" అని చెప్పాను.

"వాట్....మనోరమ హత్య చేయబడిందా?" ఆశ్చర్యంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"క్లియర్‌గా తెలీదు. కాని నేనలా అనుమానిస్తున్నాను. ఆమెను హత్యచేశారు. శవాన్ని యెక్కడో పూడ్చిపెట్టి వుండాలి. ఆమె హత్య జరిగింది కాబట్టే రామరాజు మాయమయ్యాడు. నే ననుకోవడం రామ

రాజుకీ, మనోరమ స్నేహితురాలు రత్నకుమారికీ సంబంధ ముండి తీరాలి. ఎందుకంటే రత్నకుమారి ఉత్తరాన్ని చదువుకుని మనోరమ ఇంట్లోనించి వచ్చేసింది. తర్వాత ఆమె రామరాజుతో కలిసి శివలీలకి కనిపించింది. అసలు రామరాజు—మనోరమ యెలా కలిశారు? రత్నకుమారి ద్వారా కలిసివుండాలి. అంతకంటే వేరే దారిలేదు.

రత్నకుమారి వీళ్ళిద్దరినీ ఎందుకు కలిపింది? అందువల్ల తనకొచ్చే ప్రయోజనం యేమిటి? అంతేకాదు....ఇక్కడ ఇంకో మనిషికూడా వున్నాడు. ఫోన్ నెంబరు పన్నెండు యజమాని రాజారావు. అతనిక్కూడా ఈ కేసుతో సంబంధం వుంది. అందుకే అతను తన ఉనికిని బయటకు రానివ్వడంలేదు. మనం ఇప్పుడు వేగంగా కదలాలి. లేక పోతే మనం పరిశోధనకు పూనుకొన్నట్టు హంతకుడికి తెలిసిపోతుంది. అతను పారిపోవచ్చును" అన్నాను.

"నిజమే....ముందు మనం రత్నకుమారి ఎక్కడున్నదో తెలుసుకోవాలి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"ఆమె పాత అడ్రసు నీదగ్గర వున్నదా?"

"ఉంది. శివలీల చెప్పింది."

"ఎక్కడ?"

"మల్కాజిగిరిలో."

"వెంటనే బయల్దేరుదాం."

ఇద్దరం స్కూటర్ మీద బయల్దేరాం. పావుగంటలో మల్కాజిగిరికి వెళ్ళాము.

డోర్ నెంబరు ప్రకారం రత్నకుమారి యింతకుముందు వున్న గదిని కనుక్కున్నాము. ఆ గదికి తాళంపెట్టివుంది.

"ఎవరు కావాలి?"

ఎదురుగా కిళ్లీబంకులో కూర్చున్న ఓ ఆడమనిషి అడి

"రత్నకుమారి అడ్రసు దొరికింది" అని స్కూటరు స్టార్టు చేశాను.

స్కూటరు ఒకచోట ఆగింది. రత్నకుమారి ఎడ్రసు అదే. తీరా గేటు నెట్టుకొని లోపలకు వెళ్ళిన తర్వాత ఇంటికి తాళం వేసివుంది. పక్కపోర్షన్‌లో ఎవరో ఓ ముసలామె కళ్ళజోడు పెట్టుకొని ఏదో చదువుతోంది.

రత్నకుమారి గురించి ఆమెను అడిగాను.

ఆమె గురించిన వివరాలు తనకు అంతగా తెలియవని చెప్పిందామె. ఏదో ఉద్యోగం చేస్తున్నదనీ, ఒక్కొక్క సారి కొన్ని రోజులపాటు ఇంటికి రాదని కూడా చెప్పిందామె.

నిరుత్సాహంగా ఇన్‌స్పెక్టర్ని చూశాను.

"ఎక్కడికి పోతుంది బ్రదర్? ఉంటున్నది ఇక్కడే కదా. మళ్ళీ వద్దాం. స్టేషన్‌కు వెళ్ళి ఇద్దరు కానిస్టేబుళ్ళను పంపించి నిఘా ఏర్పాటు చేయిద్దాం. దొరుకుతుంది" అన్నాడు చిన్నగా.

నేను మవునంగా వెనక్కు మళ్ళాను.

## 6

ఐదు నిముషాల్లో ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ నలుగురు పోలీసులతో జీపులో బయల్దేరాడు.

ముందు నా స్కూటరు—వెనుక పోలీసు జీపు.

ఈ గూడుపుఠాణీ కంతటికీ ముఖ్యకేంద్రం—ఫోన్ నెంబర్ పన్నెండు. రత్నకుమారి ఆ యింటికి వెళ్ళినట్టు ఇప్పుడే మఫ్టీ పోలీసు ఫోన్ చేసి చెప్పాడు.

రాజారావు యింటిముందు పోలీసుజీపు ఆగింది. అప్పటికే నేను స్కూటరు దిగాను. మఫ్టీలో వున్న కానిస్టేబుల్ మాకు సెల్యూట్ చేశాడు.

అక్కడినించి కిందికి మెట్లు కనిపించాయి. గబగబా అందరం లోపలకు దిగాము.

మెట్లు ఆగిపోయాయి. కింద విశాలమైన హాలు కనిపించింది.

ఆ హాల్లో ఓ ఇనుప స్తంభానికి కట్టివేయబడి ఓ యువతి కనిపించింది. ఆమెను చూడగానే నా కళ్ళు సంతోషంతో మెరిశాయి.

ఆమె ఎదురుగా ఇంకో యువతి చేతిలో కొరడా పట్టుకుని నిలబడివుంది. వాళ్ళ ఎదురుగా కుర్చీలో కూర్చుని విస్కీ తాగుతున్నాడు ఓ వ్యక్తి—ఆయనకు యాభై యేళ్ళుంటాయి.

వాళ్ళు మమ్మల్ని చూడలేదు.

కొరడా పైకెత్తింది ఆమె.

"ఆగు" గర్జించాను.

ఉలిక్కిపడి వెనక్కి చూసిందామె. ఆయన కూడా చివాలున లేచి నిలబడబోయాడు.

"తొందరపడకు రత్నకుమారీ. ఎంతయినా మనోరమ నీ క్లాసుయేటు—నీ స్నేహితురాలు" అన్నాను నవ్వుతూ.

మనోరమ కృతజ్ఞతతో మావైపు చూసింది. ఆమె మాట్లాడటానికి వీల్లేకుండా నోటికి ప్లాస్టరు అంటించారు.

విస్కీ తాగుతున్న మనిషి చటుక్కున లేచి నిలబడ్డాడు. అతడే రాజారావు.

రత్నకుమారి మొహంలో నెత్తురుచుక్క కనిపించలేదు.

"ఇద్దరికీ బేడీలు వెయ్యండి" అన్నాడు ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్స్‌ను.

మరునిముషంలో రత్నకుమారికీ, రాజారావుకీ చేతులకి

జరిగింది. అప్పుడప్పుడు రామరాజు, రత్నకుమారి గదికి వచ్చేవాడుట.

ఓ సారి నేను ఓ ఉద్యోగానికి పరీక్షలు రాయటానికి హైద్రాబాద్ వెళ్ళాను. అప్పుడు నేను రత్నకుమారి గదిలో వున్నాను. అప్పుడే నేను రామరాజుని కలుసుకోవటం జరిగింది. అతను నిరుద్యోగి.

అక్కడున్న వారం రోజుల్లోనే రామరాజు నేను బాగా దగ్గరయినాము. అతను నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు. కాని అతనికి ఉద్యోగం లేదని నేను వెంటనే అందుకు ఒప్పుకోలేదు. ఉద్యోగం వచ్చిన తర్వాత చేసుకుందామన్నాను. సరేనన్నాడు. తర్వాత నేను యింటికి వచ్చాను.

తర్వాత నాకు ఒక రోజు హఠాత్తుగా రత్నకుమారి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది. అందులో రామరాజుకి ఉద్యోగం వచ్చిందనీ, అతను నన్ను వెంటనే బయల్దేరి రమ్మన్నాడనీ, పెళ్ళి చేసుకోవటానికి సిద్ధంగా వున్నాడనీ రాసింది.

ఆ విషయం నేను ఇంట్లో అమ్మకీ, చెల్లికీ చెప్పలేదు. ఎందుకంటే మా అమ్మ నేను వెళ్ళటానికి ఒప్పుకోదు. చెల్లెలికి చెబుదామనుకొన్నాను. దానికి చెబితే అది తప్పకుండా అమ్మతో చెబుతుంది. అందువల్ల యెవరికీ చెప్పకుండా హైద్రాబాద్ వచ్చేశాను.

రామరాజు నన్ను ఓ గుళ్ళో పెళ్ళి చేసుకొన్నాడు. ఇద్దరం ఓ ఇంట్లో కాపురం పెట్టాము. కాపురం పెట్టిన కొన్నిరోజులకి రామరాజు తను చేసిన ఓ చిన్న తప్పు కారణంగా ఉద్యోగం పోయిందనీ, నేను వెళ్ళి ఓ రాత్రి

తన యజమానితో గడిపితే తన ఉద్యోగం వస్తుందని చెప్పాడు. అందుకు నేను ఒప్పుకోలేదు. అతన్ని నిందించాను. అతను నన్ను కొట్టాడు.

ఆ రోజునించీ అతను నన్ను రోజూ కొడుతూనే వున్నాడు. నేను అతను చెప్పినట్టు నా శీలాన్ని బలివ్వటానికి ఒప్పుకోలేదు.

తర్వాత ఒకరోజు రాజారావు, రత్నకుమారితో కలిసి వచ్చాడు. అతనే తన యజమాని అని చెప్పాడు రామరాజు. ఆయన నన్ను ఒక్కసారి తనకు లొంగిపొమ్మని అన్నాడు. నేను అందుకు ఒప్పుకోలేదు.

అప్పుడే నాకు అందరి నిజరూపాలు, వాళ్ళు చేస్తున్న ఘోరం గురించి తెలిసింది.

రాజారావు, రామరాజు, రత్నకుమారి కలిసి నగరంలో కొన్నిచోట్ల బ్రోతల్ హావుసులను నడుపుతున్నారు. ఆ ఊబిలోకి నన్ను లాగటానికే రత్నకుమారి నాకా ఉత్తరం రాసింది.

నేను రామరాజును తిట్టాను. తనని నమ్మి అందర్నీ వదిలివచ్చినందుకు నాకు తగిన శిక్షే పడిందని ఏడ్చాను. నన్ను బలవంతం చేస్తే ఆత్మహత్య చేసుకొంటానని చెప్పాను.

నా మాటలతో రామరాజులో కొంచెం మార్పు వచ్చింది. నా యేడుపు అతన్ని కరిగించింది. అతను నన్ను విడిపించమని రాజారావును అడిగాడు. కాని రాజారావు అందుకు ఒప్పుకోలేదు. ఇద్దరికీ ఘర్షణ జరిగింది. అప్పుడే ఆ రాక్షసి రత్నకుమారి అతన్ని రివాల్వర్ తో కాల్చింది. నా ముందే అతను మొదలు నరికిన చెట్టులా కూలిపోయాడు. ఆ తర్వాత అతని బట్టల్ని, ఆ రివాల్వర్ నీ తీసుకెళ్ళి అటక

